## క్లుప్తంగా

### తరలివచ్చిన జనం..

శిరివెళ్ల: మండలంలో సోమవారం చెదురు మదురు సంఘటనలు మినహా సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 6 గంటలకే ఓటు వేయడానికి ప్రజలు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. గుండంపాడులో 91 పోలింగ్ బూతులో ఈవీఎం మొరాయించడంతో ఉదయం 10.30 గంటల తర్వాత పోలింగ్ ప్రారంభమైంది. మొరాయించిన బూత్‌లో రాత్రి 9.20 గంటల దాకా పోలింగ్ జరిగింది. కోటపాడు ఒక బూతు, గోవిందపల్లెలో రెండు బూతులలో రాత్రి 8.45 గంటల దాకా పోలింగ్ జరిగింది. మండల కేంద్రం శిరివెళ్లలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 5.30 గంటల మధ్య ఇరుపార్టీ కార్యకర్తల మధ్య స్వల్ప వివాదం నెలకొనింది.

**శిరివెళ్లలో 83.26 శాతం ఓటింగ్**

మండలంలో భారీగా ఓటింగ్ శాతం నమోదైంది. మండలంలో మొత్తం 47,412 మంది ఓటర్లకు గాను 39,478 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. శిరివెళ్లలో 14,505 ఓట్లకు గాను 11,530 (79.48శాతం)ఓట్లు నమోదయ్యాయి. యర్రగుంట్లలో 5813కు గాను 4,719 ఓట్లు, గుంప్రమాన్‌దిన్నెలో 1850కు గాను 1605, జీనేపల్లెలో 1065కు గాను 1605, వనికినిదిన్నెలో 793కు 715, చెన్నూరులో 1350కుగాను 1236, ఇసుకపల్లెలో 716కు 658, రాజనగరంలో 713కు గాను 511, గంగవరంలో 1463కు గాను 1255, బోయలకుంట్లలో 2,705కుగాను 2,319, మహదేవపురంలో 1714కు గాను 1421, పచ్చర్లలో 250కుగాను 236, వెంకటాపురంలో 1,175కు గాను 949, వీరారెడ్డిపల్లెలో 1236కు గాను 1015, కామినేనిపల్లెలో 1021కుగాను 1021 ఓట్లు పోలయ్యాయి. కోటపాడులో 2,227 ఓట్లకు గాను 1,827 ఓట్లు పోలయ్యాయి. గుండంపాడులో 1477కు గాను 1,321 ఓట్లు పోలయ్యాయి.


కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్న నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి


ఆళ్లగడ్డలోని వైపీపీఎం డిగ్రీ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రఘువీర్ రెడ్డి


ఆళ్లగడ్డలోని వైపీపీఎం డిగ్రీ కళాశాల పోలింగ్ బూత్‌కు ఉదయం 7:30కు బారులుదీరిన ఓటర్లు


సాయంత్రం 6:30 దాటినా దొర్నిపాడు బూత్ 36లో ఓటర్ల బారులు

# ఓటుకు పోటెత్తారు


ఉమాపతి నగరంలో అంధుడు రవికుమార్

- ఉదయం 7గంటల నుంచే బారులుదీరిన ఓటర్లు
- అక్కడక్కడా కొంతసేపు మొరాయించిన ఈవీఎంలు
- ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు
- చిన్న చిన్న ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్
- ఆళ్లగడ్డ, గోవిందపల్లె, శిరివెళ్ల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ రఘువీర్ రెడ్డి
- తొలిసారిగా డబ్ల్యూ కొత్తపల్లెలో వైఎస్సార్‌సీపీ తరఫున ఏజెంట్ నియామకం
- సాయంత్రం 6:30 గంటలు దాటినా తగ్గని ఓటర్ల బారులు


బొగ్గులైన్ మున్సిపల్ పాఠశాలలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


ఆళ్లగడ్డలో ఉదయం 7 గంటలకే బారులు తీరి రోడ్డుపైకి చేరిన ఓటర్లు

సాక్షి నెట్‌వర్క్ : ఓట్ల పండుగా సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఆళ్లగడ్డ, చాగలమర్రి, దొర్నిపాడు తదితర ప్రాంతాల్లో ఉదయం 6:30 గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఎన్నడూ లేని విధంగా మహిళలు తరలివచ్చి బూత్‌ల వద్ద నిరీక్షించారు. పలుచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో కొంత ఆలస్యంగా ఓటింగ్ ప్రక్రియ మొదలైంది. సిబ్బంది వేగంగా స్పందించడంతో సమస్య వెంటనే పరిష్కారమైంది. మధ్యాహ్నం 12 గంటల వరకు జోరుగా సాగిన పోలింగ్ ఎండ ముదరడంతో కొంత వరకు తగ్గింది. 4 గంటల తరువాత మళ్లీ వేగం పుంజుకోవడంతో పోలింగ్ కేంద్రాల వద్ద బారులు రోడ్లపైకి వచ్చాయి. చాలా ప్రాంతాల్లో సాయంత్రం 7: 30 దాటినప్పటికీ పోలింగ్ కొనసాగుతుండటం విశేషం. రుద్రవరంలో టీడీపీ నాయకుల ఓవరాక్షన్‌తో ఘర్షణ చోటు చేసుకోగా ఇద్దరు వైఎస్సార్‌సీపీ ఏజెంట్లకు గాయాలయ్యాయి. ఉయ్యాలవాడ మండలం హరివరంలో చిన్నపాటి ఘటన చోటు చేసుకుంది. అలాగే నంద్యాల మండల కానాలలో ఓటు ముందు వేయడంలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. ఇలాంటి ఘటనలు మినహా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఇక పోలీసులు చేపట్టిన ముందస్తు చర్యల కారణంగా ఓటింగ్ విజయవంతం కావడంతో ఆ శాఖ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.


పొట్టిశ్రీరాములు పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి


ఓటు వేసేందుకు దేవనగర్ పోలింగ్ కేంద్రానికి వచ్చిన దివ్యాంగుడు


డబ్ల్యూ. కొత్తపల్లెలో తొలిసారిగా బారులు తీరన ఓటర్లు


గుండుపాపలలో..


చాకరాజువేముల గ్రామంలో పోలింగ్ సరళిని పరిశీలించి వస్తున్న గంగుల ప్రభాకర్‌రెడ్డి


ఓటర్లు బారులు తీరడంతో నిలుచోలేక నిరీక్షిస్తున్న వృద్ధులు


బోయలకుంట్లలో వీల్‌చైర్‌లో ఓటు వేయడానికి వచ్చిన వృద్ధురాలు


కామినేనిపల్లెలో ఓటు వేసిన 89 ఏళ్ల వృద్ధురాలు


చాగలమర్రిలోని 220,221,222 పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 6.30 గంటలకే బారులు


చాకరాజువేముల గ్రామంలో..

# ప్రశాంతంగా పోలింగ్

- చెదురుముదురు సంఘటనల మినహా 295 పోలింగ్ ప్రశాంతం
- కొన్ని కేంద్రాల్లో రాత్రి 9 గంటల వరకు కొనసాగిన ఓటింగ్
- సుమారు 83 శాతం పోలింగ్ నమోదు

ఆళ్లగడ్డ: సార్వత్రిక ఎన్నికల్లో ఓటేసెందుకు జనం పోటెత్తారు. ఏప్రిల్ 18న ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి రాజకీయ పార్టీ నాయకులు అలుపెరగకుండా చేసిన ప్రచారం 11వ తేదీతో ముగిసింది. సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6గంటల వరకు ఓటుహక్కు వినియోగించుకునేలా ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఉదయం 6 గంటలు కాకముందే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహంతో బారులు తీరారు. నియోజకవర్గంలో 295 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2,30,560 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో సుమారు 83 శాతం మేర ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్కువగా యువత, మహిళలు తమ ఓటు హక్కును వినియోంచుకునేందుకు ఆసక్తి చూపారు.

**స్ట్రాంగ్ రూంలకు ఈవీఎంలు**

నియోజవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో వినియోగించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు నంద్యాల ఆర్జీఎం కళాశాలలోని స్ట్రాంగ్ రూంకు తరలించారు. పోలింగ్ ముగిసిన అనంతరం పోలీసుల భద్రత మధ్య వాహనాల్లో తరలించారు. ఈవీఎంలను భద్రపర్చిన అనంతరం మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**వెబ్ కాస్టింగ్‌తో పోలింగ్ పరిశీలన**

నియోజవర్గంలోని 295 పోలింగ్ కేంద్రాల్లో 105 పోలింగ్ కేంద్రాలను అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా ఎన్నికల సంఘం ప్రకటించడంతో వాటిల్లో సీసీ కెమెరాలు అమర్చారు. వీటితో జిల్లా ఎన్నికల అధికారులు వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని అనుక్షణం పరిశీలించారు.

**ఉయ్యాలవాడలో ప్రశాంతంగా పోలింగ్**

ఉయ్యాలవాడ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్ చెదురుమదురు సంఘటనలు మినహా మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈవీఎంలు మొరాయించడంతో కాకరవాడ, హరివరం, నర్సిపల్లె గ్రామాల్లో ఒక గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. మండల కేంద్రం ఉయ్యాలవాడలో 43,44,45,46 పోలింగ్ కేంద్రాల్లో సాంకేతిక కారణాలతో మధ్యాహ్నం వరకు పోలింగ్ నెమ్మదిగానే కొనసాగింది. కొందరు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి వెనుదిరిగి వెళ్లారు. కొందరు అలాగే గంటల తరబడి నిరీక్షించారు. తుడుమలదిన్నె, మాయలూరు, హరివరం, నర్సిపల్లె గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలలో సాయంత్రం పోలింగ్ 6 గంటల సమయం ముగిసే సమాయనికి ఓటర్లు క్యూలైన్లలో నిలిచి ఉండడంతో అందరికీ ఓటు వేసేందుకు అధికారులు అనుమతిచ్చారు. ఉదయం నుంచి మధ్య మధ్యలో ఈవీఎంలు మొరాయించడంతోనే పోలింగ్ మందకొడిగా సాగింది. క్యూలైన్లలో వారందరికీ రాత్రి సమయమైనప్పటికీ కూడా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అనుమతించినట్లు అసిస్టెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణ తెలిపారు. రాత్రి 7:45గంటలు దాటినా మాయలూరు, తుడుమలదిన్నె, హరివరం, నర్సిపల్లెలో పోలింగ్ కొనసాగడం విశేషం .ఉయ్యాలవాడ 46వ పోలింగ్ కేంద్రంలో వైఎస్సార్ సీపీ నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే గ్రామంలోని పలు కేంద్రాల్లోని ఓటింగ్ సరళిని పరిశీలించారు. మొత్తం మీద సుమారు 85 శాతం పోలింగ్ నమోదైంది.

**దొర్నిపాడు:** సాధారణ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్‌కు ఓటర్లు జై కొట్టారు. ఉదయం నుంచి ఓటర్లు ఎంతో ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. ముఖ్యంగా మహిళా ఓటర్లు ఎక్కడ చూసిన బారులు తీరారు. మండలంలో మొత్తం 20,056 మంది ఓటర్లు ఉండగా 17,126 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మొత్తం 85.39 శాతం పోలింగ్ నమోదైంది. అమ్మిరెడ్డినగరంలో 627 ఓట్లకు గాను 562 (89.63 శాతం), అర్జునాపురంలో 749కి 638 (85.18), చాకరాజువేముల 3,365గాను 2,866 (85.17), క్రిష్టిపాడు 1682గాను 1,294 (76.93), కొండాపురం 1,130గాను 900 (79.64), బుర్రారెడ్డిపల్లెలో 1,399గాను 1,210 (86.49), దొర్నిపాడు 4159గాను 3,663 (86.00), గుండుపాపల 1,727గాను 1,550 (89.75), డబ్ల్యూ గోవిందిన్నె 2,030గాను 1,750 (86.20), డబ్ల్యూ కొత్తపల్లె 1,739గాను 1,432 (82.34), రామచంద్రాపురం 1,294గాను 1,082(83.61) శాతం నమోదైనట్లు అధికారులు వివరించారు.

**చాగలమర్రి:** మండలంలోని 52 పోలింగ్ కేంద్రాల్లో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మండలంఓ రాత్రి 8.00 గంటలకు నమోదైన పోలింగ్ ప్రకారం మొత్తం 82 శాతానికి పైగా ఓట్లు పోలైనట్లు ఏఈఆర్‌ఓ రమణమ్మ తెలిపారు. ఓటర్లు ఉదయం 6.00 గంటల నుండే పోలింగ్ కేంద్రాలకు వందల సంఖ్యల్లో తరలివచ్చారు. ఈ పోలింగ్‌లో మహిళలు ఆసక్తి చూపి తరలిరావడం విశేషం. చాగలమర్రిలో 210 పోలింగ్ కేంద్రంలో ఉదయం నుండి ఈవీఎం సాంకేతిక కారణాలతో మొరాయించడంతో ఓటర్లకు ఇబ్బంది కలిగింది. చింతల చెరువు గ్రామంలోని 236 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ గంట ఆలస్యంగా ప్రారంభమైంది. తోడేండ్లపల్లె, చాగలమర్రి, ముత్యాలపాడులో పోలింగ్ సమయం పూర్తయినా ఓటర్లు ఉండటంతో సిబ్బంది టోకన్లు పంపిణీ చేసి పోలింగ్‌ను రాత్రి 9.00 గంటలు గడిచినా కొనసాగించారు. తోడేండ్లపల్లెలో 1,067 ఓట్లు ఉండగా రాత్రి 8.30 గంటల వరకు 800 ఓట్లు పోలయ్యాయి. మిగిలిన సుమారు 170 మంది ఓటర్లు క్యూలో ఉన్నారు.

**రుద్రవరం:** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సోమవారం మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లోని 52 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైంది. ఒకటి రెండు చోట్ల ఈవీఎంలు మొరాయించినా కొద్ది సేపటికే తిరిగి పని చేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. మండలంలో మొత్తం 36,491 మంది ఓటర్లు ఉండగా 82 శాతం మంది ఓటును వినియోగించుకున్నారు.రుద్రవరంలో టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ ఏజెంట్లపై దాడికి పాల్పడటం, ఆలమూరు,ఎల్లావత్తుల గ్రామాల్లో ఇరువర్గాల మధ్య స్వల్ప వాగ్వాదాలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది.


పసురపాడులో మోడల్ పోలింగ్ స్టేషన్ ఓటర్ల సందడి

గోస్పాడు: మండలంలోని పసురపాడు గ్రామంలో మోడల్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాలలో 255, 256 పోలింగ్ స్టేషన్లను మోడల్ పోలింగ్ స్టేషన్లుగా మార్చారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రత్యేకంగా షామియానాలను ఏర్పాటు చేయడంతో పాటు నేలపై కార్పెట్లు వేసి, రంగురంగుల పదరాలతో అలంకరించి ఓటర్లకు సౌకర్యవంతంగా రూపొందించారు. ఓటర్లకు ఎండవేడిమి నుంచి ఉపశమనం కలగడంతో సంతృప్తి చెందారు.


ఆళగడ్డలో..దివ్యాంగుడిని తీసుకొస్తున్న సహాయకులు


తోడేండ్లపల్లెలోని 203 పోలింగ్ కేంద్రంలో రాత్రి 9 గంటల వరకు క్యూలో నిలిచిన ఓటర్లు



ఓటేయానికి వచ్చిన సౌభాగ్యమ్మ వృద్ధుడు

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు



ఎస్‌టీ జోసెఫ్ పాఠశాలలో ఓటు వేసిన శిల్పా రవి



ఓటు వేసిన ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, హబీబుల్లా

నంద్యాల (అర్బన్): నంద్యాల నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో పలువురు రాజకీయ పార్టీల ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఎస్‌టీ జోసెఫ్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా నేషనల్ ఇంగ్లిష్ మీడియం పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకోగా, ముస్లిం మైనార్టీ ప్రభుత్వ సలహాదారు డీఎస్ హబీబుల్లా ఎన్‌టీఆర్ షాదీఖానా వద్ద ఉన్న 55వ పోలింగ్ బూత్‌లో, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి దీబగుంట్ల పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నంద్యాలఅర్బన్/సిటీ/టౌన్/బొమ్మలసత్రం/గోస్పాడు: నంద్యాల నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు చెదురు మదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసాయి. పురుషులు 1,30,278 మంది మహిళలు 1,37,273 తో పాటు 94 ఇతరులు ఉండగా మొత్తం 2,67,648 మంది ఓటర్లు ఉన్నారు. 281 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 74 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు.

- పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే అభ్యర్థులు శిల్పా రవి, ఫరూక్, మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే సతీమణి నాగిని రవిసింగారెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.
- తెలుగు పేట పోలింగ్ కేంద్రంలో సిబ్బంది కొరతగా ఉండటంతో పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. కేంద్రం వద్ద కొద్దిపాటి ఉద్రిక్తతల మినహా ఎటువంటి సంఘటనలు చోటుచేసుకోలేదు. ఓటర్లు క్యూలో నిలబడలేక అసహనానికి గురయ్యారు.
- నూనెపల్లి పొట్టి శ్రీరాములు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ సాయంత్రానికే ముగిసింది.
- ఎన్జీవో కాలనీలోని పోలింగ్ కేంద్రంలో మధ్యాహ్నానికి 70 శాతం పోలింగ్ పూర్తవగా మిగిలిన ఓటర్లు సాయంత్రానికి ఓటు హక్కును వినియోగించుకున్నారు.
- పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఎన్నికలు సజావుగా సాగాయి. స్వల్ప ఉద్రిక్తతల మధ్య పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నాలుగు పోలింగ్ కేంద్రాలు ఒకే చోట ఏర్పాటు కావటంతో ఓటర్లు ఎటువైపు వెళ్లాలో అర్థంకానీ పరిస్థితి నెలకొంది.
- సాదిక్ నగర్ పోలింగ్ కేంద్రంలో సాయంత్ర నాలుగు గంటలకే ఓటర్లంతా ఓటు హక్కును వినియోగించుకున్నారు.
- దేవనగర్‌లో ఉదయం 6 గంటల నుంచి ఓటర్లు స్థానిక మున్సిపల్ పాఠశాల వద్దకు వచ్చి క్యూలో నిలుచున్నారు. అయితే టీడీపీ ఏజెంట్లు కాస్త ఆలస్యంగా రావటంతో 7.30 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది.
- పట్టణంలోని బొగ్గులైన్ వీధిలోని మున్సిపల్ పాఠశాలలను అధికారులు మోడల్ పోలింగ్ కేంద్రంగా అలంకరించారు.


ఓటేసేందుకు క్యూలో ఉన్న యువత


నంద్యాల తెలుగుపేటలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు చంటి బిడ్డతో వచ్చిన బాలింత


ముత్తలూరులో దివ్యాంగుడిని ఓటు వేయించేందుకు వీల్ చైర్‌లో తీసుకెళ్తున్న దృశ్యం


రుద్రవరంలో బారులుదీరిన ఓటర్లు


ఆర్.పాంపల్లెలో ఉదయం 7 గంటలకు ముందే కేంద్రం వద్ద ఓటర్ల బారులు


ఓటు హక్కు వినియోగించుకున్న గంగుల ప్రభాకర్ రెడ్డి


ఓటు హక్కు వినియోగించుకున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రరెడ్డి


ఉయ్యాలవాడలో ఉదయం 9గంటల సమయంలో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


రుద్రవరంలో మహిళకు వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది


ఉయ్యాలవాడ 46వ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎంపీ పోచా